1

# విధేయత: అనగానేమి?

*ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధిపొందినవాడై, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీయులకు 5:8, 9).*

విధేయత అనగా ఒకరు మరొకరి ఆజ్ఞలకు యిష్టపూర్వకముగా లోబడే ప్రత్యుత్తరము. అందులో రెంటిని, ఏమి ఆజ్ఞాపించబడినదో దానిని చేయుట, మరియు ఏమి ఆజ్ఞాపించపడలేదో దానిని చేయకుండ ఉండుటయు చేర్చబడింది. చాలా విషయాలలో, విధేయత కారణమును అడుగదు లేదా వెదకదు కానీ ప్రశ్నించకుండ కోరినవాటిని అంగీకరిస్తుంది. విధేయత వెనుక విశ్వాసము (హెబ్రీయులకు 11:8), నిరీక్షణ (1 యోహాను 3:3), మరియు ప్రేమ (యోహాను 14:15) ప్రేరేపించే శక్తులైయుండాలని దేవుడు కోరుతున్నాడు.

మన రక్షణ దేవుని చిత్తమును చేయుటమీద మరియు యేసుకు విధేయత చూపుట మీద ఆధారపడి ఉంటుంది (హెబ్రీయులకు 5:9). తీర్పు దినమున అనేకులకు ఆశ్చర్యాన్ని కలిగించేలా *"నాయొద్దనుండి పోండని"* భయానకమైన మాటలు పలుకుతానని యేసు హెచ్చరించారు (మత్తయి 7:21-23), వారి శాపగ్రస్తమైన స్థితి వారిని భంగపరచును. మత్తయి 7లోని తీర్పు దృశ్యములో చిత్రించబడినవారు దుర్నీతిపరులు, మత సంబంధులు, అవిశ్వాసులు, లేదా ప్రభువును సేవించుటలో ప్రయాసపడనివారు కారు. వారు యేసు నామమున అద్భుతములు మరియు మహత్కార్యములు చేశారని విశ్వసించియుండిరి. వారు యేసును సేవించుటకు ప్రయత్నించియుండిరని సాక్ష్యము సూచించుచున్నది. దేవుని ఉపదేశమునను సరించవలసియుండగా, వారి సొంత ఇష్టానుసారముగా ఆయనను సేవింప వెదకిరి - వారి ఇష్టప్రకారం చేయుచుండిరి అనేది వారి సమస్య. పరలోకమందున్న దేవుని చిత్తము ప్రకారము చేయువారే పరలోకములోనికి ప్రవేశింతురు.

యేసు యొక్క యితర వాక్యములు ఈ సత్యాన్ని ఉదహరిస్తున్నాయి:

> దేవుని వాక్యమును విని దాని ప్రకారము *జరిగించువారే* నా తల్లియు నా సహోదరులు (లూకా 8:21; నొక్కి చెప్పింది నాది; మత్తయి 12:50 చూడు).

> దేవుని వాక్యము విని దానిని *గైకొనువారు* మరి ధన్యులు (లూకా 11:28; నొక్కి చెప్పింది నాది).

> కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి *విధేయుడు* కానివాడు జీవము చూడడు కాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును (యోహాను 3:36; నొక్కి చెప్పింది నాది).

> నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమునందు వానికి తీర్పు తీర్చును ... ఏలయనగా నా అంతట

> నేనే మాటలాడలేదు; నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞయిచ్చియున్నాడు. మరియు ఆయన ఆజ్ఞ నిత్య జీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను నా తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను (యోహాను 12:48-50).

యేసు తన బోధలను తండ్రి మాటలకు పరిమితం చేసుకొనుటకు జాగ్రత వహించాడు. ఈ మాటలను పరిశుద్ధాత్మకు అనుగ్రహించాడు. పరిశుద్ధాత్మ తన సొంత మాటలను పలుకలేదు గాని యేసు అనుగ్రహించిన మాటలనే మాట్లాడెను (యోహాను 16:14). ఆయన నామమున బోధించేవారు కూడ అలాగే బోధించాలని యేసు నేడు కోరుచున్నాడు. మరియొక సువార్తను బోధించువాడు *శాపగ్రస్తుడగును* (గలతీయులకు 1:8, 9).

రక్షణ మరియు దేవునితో మన బాంధవ్యాలు దేవుని చిత్తమును చేయుటమీద ఆధారపడి యున్నాయి. మన సొంత ఇష్టాలకు అనుగుణంగా ఆయనను సేవించే హక్కు మనకు ఇవ్వలేదు.

> దేవుని ఆజ్ఞలను *అనుసరించుటయే* ముఖ్యము (1 కొరింథీయులకు 7:19బి; నొక్కి చెప్పింది నాది).

> దేవుని *చిత్తమును జరిగించువాడు* నిరంతరము నిలుచును (1 యోహాను 2:17; నొక్కి చెప్పింది నాది).

విధేయత అనునది దేవుని ఆనందింపజేయునది. ఆయన ఆజ్ఞాపించిన మార్గమేదో దానిని అలానే చేసినట్టయితే ఆయన మనలను అంగీకరిస్తాడు. మనము ఏమి చేయుటకు యిష్టపడుదుమో లేక ఆయనకు అవశ్యకములైన వాటిని గూర్చి మనం ఏమి ఆలోచిస్తున్నామో వాటిని చేయమని ఆయన మనలను అడుగుటలేదని లేఖనములలోని ఉదహరణలు వివరిస్తున్నాయి.

దేవుని సంతోషపరచుటకు, ఆయన మాటయందు మనము విశ్వసించాలి. ఈ విశ్వాసము జాగరూకమైన విధేయతను చూపుటలో వ్యక్తపరచబడాలి. దీనికి వ్యతిరేకముగా ప్రవర్తించుట దేవుని పై తిరుగుబాటు చేయుట అవుతుంది.